ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/61/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 01.08.2025 (శనివారం) నుండి 06.08.2025 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

**గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 33.2 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26.8 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.**

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30.2 నుండి 35.2 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22.8 నుండి 27.5 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**హెచ్చరిక:**

మొదటి రోజు: **బలమైన ఉపరితల గాలులు (40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వీచే అవకాశం ఉంది.**

రెండవ రోజు: **బలమైన ఉపరితల గాలులు (40-50 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వీచే అవకాశం ఉంది.**

ముడవ రోజు: **బలమైన ఉపరితల గాలులు (30-40 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వీచే అవకాశం ఉంది.**

నాల్గవ రోజు: **బలమైన ఉపరితల గాలులు (30-40 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వీచే అవకాశం ఉంది.**

ఐదోవ రోజు: **బలమైన ఉపరితల గాలులు (30-40 కి.మీ.) వేగంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వీచే అవకాశం ఉంది.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకు త్వరగా పొలం నుండి తీసివేయాలి.
- ఆరుతడి పంటలలో ఆఖరి అంతర కృషి తరువాత ప్రతీ 2 మీటర్లకు ఒక గొడ్డు చాలు వేసుకోవాలి.
- నీటి ముంపుకు గురైన వర్షాధార పంటలలో వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అధే విధంగా రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- పస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని రైతులు పచ్చిరొట్టే పంటలను భూమిలో కలియదున్ని దమ్ము చేసుకోవాడం ప్రారంభించుకోవాలి.

**వరి**

- ప్రస్తుతం వరి పంట నారుమాడి నుండి దుబ్బుచేసే దశలో ఉన్నది.
- జులై 31వ తేదీ వరకు తెలంగాణ సోన (RNR 15048) వరి రకంతో నారుమడి పోయుటకు అనుకూలం.
- నీటి ముంపుకు గురి అయిన నారు మడులు మరియు వరి పొలాల నుండి మురుగు నీటిని వెంటనే తీసివేయాలి

- వర్షాలు తగ్గిన తరువాత, ఇప్పటివరకు నారు వేసుకొని రైతాంగం ఇప్పుడు కురిసిన వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తే పద్ధతిలో సిఫార్సు చేసిన నేరు మరియు కలుపు యాజమాన్య పద్ధతులు ఉపయోగించుకొని స్వల్పకాలిక (120-125 రోజుల) వరి రకాలను విత్తుకోవటానికి అనుకూలం.
- నీటి ముంపుకు గురైన వరి పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం ఆశించుటకు అనుకూలం. ఈ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరగట్టి మళ్లీ నీరివ్వాలి.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే నారుమడికి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలను ఇసుకలో కలిపి చలుకోవాలి.
- తరచుగా వరి కాండంతొలుచు పురుగు ఆశించే ప్రాంతాలలో ముందస్తు చర్య నివారణ భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను నాటిన 15 రోజులకు వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడును నివారించుకోవచ్చును.
- నాటు పెట్టిన తర్వాత ప్రతి 2మీటర్లకు కాలిబాటను తీయటం వలన గాలి వెలుతురూ బాగా ప్రసరించడంతో బాటు సుడిదోమ ఉదృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు మరియు పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది.
- నీరు ఆలస్యంగా వచ్చి దీర్ఘకాలిక వరి రకాల నారు నాటు పెట్టుకోవడం ఆలస్యమైన ప్రాంతాలలో, 50రోజుల వయస్సు ఉన్న నారు ఆకు చివరలను త్రుంచి వేసి కుదురుకు 5 నుండి 6 మొక్కల చొప్పున, చదరపు మీటరుకు 66మొక్కలు ఉండే విధంగా 15x10 దూరంలో నాటువేయాలి.
- దీర్ఘకాలిక రకాలకు సిఫారసు చేసిన దానికంటే 25శాతం ఎక్కువగా తీసుకొని, నాటుపెట్టినప్పుడు 50శాతం మరియు మిగత 50శాతం రెండు దఫాలుగా 15రోజుల వ్యవధిలో రెండు సార్లు అందించాలి.
- ముదురు నారును ఉపయోగించుకొని మధ్య మరియు స్వల్ప కాలిక రకాలను నాటుపెట్టినప్పుడు సిఫార్సు చేసిన నత్రజని మోతాదును 25శాతం ఎక్కువగా తీసుకొని నాటు పెట్టినప్పుడు 75శాతం మరియు మిగతా 25శాతం నాటు పెట్టిన 30-35 రోజుల వ్యవధిలో పైపాటుగా అందించాలి.
- కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు ఆశించకుండా వరి పొలంగట్లను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి.

**ప్రత్తి**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- పొలం నుండి మురుగు నీటిని త్వరగా తీసివేసి వీలైనంత త్వరగా అంతర కృషి చేసుకోవాలి.
- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడలు తెగులు ఆశించుటకు అనుకూలం. వర్షాలు ఆగిన తరువాత వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు తడిచేల 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె (13:0:45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి
  - ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి
- ముందు చర్యలలో నివారణ భాగంగా పసుపు, తెలుపు మరియు నీలం రంగు జిగురు పూసిన అట్టలను (10 చొప్పున) అమర్చుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ముందుగా విత్తుకున్న ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార ప్రత్తి పంటలో పైపాటు నత్రజని మరియు పొటాషియం ఇచ్చే ఎరువులను 20, 40 మరియు 60 రోజులకు విత్తిన సమయాన్ని బట్టి అందించాలి.

**మొక్కజొన్న**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉన్నది.
- మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు కాబట్టి పొలం నుండి నీటిని వెంటనే తీసివేయాలి లేనట్లయితే మొక్కలు పసుపు వర్ణంలోకి మారుతాయి.
- అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఏపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.
- కత్తెర పురుగు నివారణకు విత్తిన 14 రోజులకు వేప కషాయాన్ని ముందు నివారణ చర్యలలో భాగంగా వేపనూనెను పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.
- మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవాలి.

**కంది**

- ప్రస్తుతం పంట మొలక దశ నుండి కొమ్మలు ఏర్పడే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురైన పంటలో ఫైటాప్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుతం పంట శాకీయ దశ నుండి పూత మరియు పింద అభివృద్ధి దశలో ఉన్నది
- అధిక వర్షాల వలన పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచచో, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మోదళ్ళ చుట్టూ పోయాలి.

- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు నివారణకు, 1 మి.లీ. నోవల్యూరాన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ 20% EC లేదా 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో చిత్త పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- అధిక వర్షాల వలన టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమడులలో నారు కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.

**పసుపు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో ఇనుప దాతువు లోపం ఆశించుటకు అనుకూలం. నివారణకు 5గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ లేదా 10గ్రా. అన్నభేది + 1 గ్రా. నిమ్మఉప్పు మందును లీటరు నీటికి కలిపి 15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**చెరకు**

- ముంపుకు గురైయ్యే ప్రాంతాలల్లో ప్రతీ 25 మీటర్లకు ఊటకాలువలు ఏర్పాటు చేసుకొని తోటలో నీరు నిలువకుండా మురుగు నీటి కాలువల ద్వారా నీటిని తీసివేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Unit (ACRU),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad -30.

Bulletin No. XXXVI/61/2025

## WEATHER BASED AGROMET ADVISORIES
## FOR TELANGANA STATE

FROM DATE: 01.08.2025 (Saturday) TO 06.08.2025 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, heavy rains occurred at isolated places and light to moderate rains occurred at most places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29°C to 33.2°C and 20°C to 26.8°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at isolated places over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 30.2°C to 35.2°C and 22.8°C to 27.5°C respectively.

**Warning:**

**Day 1:** Strong surface winds up to (40-50 kmph) very likely to prevail at isolated places in ALL districts of Telangana.

**Day 2:** Strong surface winds up to (40-50 kmph) very likely to prevail at isolated places in ALL districts of Telangana.

**Day 3:** Strong surface winds up to (30-40 kmph) very likely to prevail at isolated places in ALL districts of Telangana.

**Day 4:** Strong surface winds up to (30-40 kmph) very likely to prevail at isolated places in ALL districts of Telangana.

**Day 5:** Strong surface winds up to (30-40 kmph) very likely to prevail at isolated places in ALL districts of Telangana.

## Weather based Agro Advisories

- Drain out excess water from the field immediately wherever heavy rainfall received.
- In ID crops form dead furrows/ conservation furrows after last Intercultivation to conserve the moisture.
- In water logged fields (ID crops) go for Intercultivation as early as possible under optimum moisture condition.
- In view of the thunderstorm accompanied with lightning forecast, farmers are advised to move away from water bodies, electric poles and wires and further advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheep's to take shelter under trees.
- Using wide spread rains, farmers are advised to go for incorporation of insitu green manure crops and initiate the puddling of paddy fields.

**Rice**

- The crop is at nursery stage to maximum tillering stage.
- Advised to take up the paddy nurseries using Telangana Sona (RNR 15048) up to 31st of July.
- Remove the excess water from the submerged rice nurseries and recently transplanted paddy fields immediately.
- After cessation of rains, if sufficient time is not available to raise the nursery, direct seeding of short duration varieties (120-125 days) under puddle conditions (Wet DSR) is recommended using recommended water and weed management practices.
- Prevailing water logged conditions are congenial for the incidence of Sulphide Injury in rice, drain

out the water from fields, then field should be dried until it gets thin hairline cracks and irrigate the field again.

- Prevailing weather conditions are congenial for the incidence of Zinc Deficiency in Rice. To control, spray Zinc Sulphate @ 2 g per liter of water twice at weekly interval.
- Farmers are advised to apply the Carbofuran 3CG granules @ 800 g per acre of nursery one week before pulling of the nursery.
- As a preventive measure application of Carbofuran 3CG @ 10 kg per acre to control Stem Borer and Gall midge at 15 days after transplanting in areas of frequent occurrence.
- After transplanting form alleyways at 2mtrs interval to allow the free flow of the air and other natural resources, to control BPH and also help the farmer to take up the other management practices like fertilizer and pesticide application.
- Long duration varieties of 50 days old seedlings can be transplanted after clipping the leaf tips with 5-6 seedlings per hill (66 hills/m2) with a closer spacing of 15x10cm with 5-6 seedlings per hill is recommended.
- For long duration varieties apply ½ N as basal, balance in two splits at 15 days interval.
- For short duration and medium duration varieties, apply N in two splits 75% as basal and remaining 25% at 30-35 DAT.
- Keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.

**Cotton**

- The crop is at seedling stage to boll development stage.
- Drain out excess water from the fields and go for the Intercultivation as early as possible under optimum soil moisture condition.
- Prevailing excess moisture/water logged conditions are congenial for the incidence of Para Wilt in cotton. After cessation of rains, soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water twice at weekly interval and foliar spray of Multi-k (13:0:45) or Urea @ 10 g per liter of water twice at weekly interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in cotton. To control,
  - Manually collect and destroy egg masses and newly emerged larvae
  - Initial stage advised to spray 5% NSKE
- Install sticky traps of Yellow, White and Blue (10 each) as a preventive measure to control the sucking pests complex.
- Prevailing weather conditions are congenial for the occurrence of sucking pests in cotton. Advised to go for stem application of Monocrotophos + Water in the ratio of 1:4 at 30 and 45 days after sowing.
- In view of the receipt of the recent rains, in rainfed cotton advised to go for top dressing of Nitrogen and Potassic fertilizers is recommended at 20, 40 and 60 DAS depending up on the sowing time.

**Maize**

- The crop is at seedling stage to silking and tasseling stage.
- Drain out excess water from the fields to control the yellowing of the maize crop due to excess moisture.
- Maize turn to Purple colour due to prevailing excess moisture conditions led to phosphorus deficiency. After cessation of rains advised to spray 19-19-19 @ 5g or DAP @ 20g per liter of water.
- Advised to take control measures against Fall Army Worm within 14 days after sowing, with neem

oil as a preventive measure.

- Prevailing weather conditions are congenial for the incidence of Fall Army Worm in Maize. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water around the whorls.
- At knee high stage control the Fall Army Worm by placing Calcium and Sand mixture (1:9 ratio) in the whorls of the crop.

**Redgram**

- The crop is at seedling stage to branching stage.
- Prevailing excess moisture/water logged conditions are congenial for occurrence of Phytophthora Wilt in Redgram. To overcome drain out excess water from the fields.
- If incidence is noticed, after cessation of rains, soil drench with Metalaxyl @ 2g per liter of water.

**Soybean**

- The crop is at vegetative and flowering to pod elongation stage.
- Prevailing excess moisture conditions are congenial for occurrence of Root Rot in Soybean. To overcome drain out excess water from the fields. If incidence is noticed, after cessation of rains, soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in Soybean. To control, spray Novaluron @ 1 ml or Chlorpyriphos @ 2.5 ml or Thiodicarb @ 1.5g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Flea Beetle in Soybean. To control, spray Acephate @ 1.5g or Dimethoate @ 2ml per liter of water.

**Vegetables**

- Heavy rains are congenial for the occurrence of damping off in nurseries of Tomato, Brinjal, Chilli and Mari Gold. To control drench the soil with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Turmeric**

- Prevailing weather conditions are congenial for the occurrence of iron deficiency in Turmeric. To control, spray Ferrous Sulphate @ 5g or Annabedhi @ 10 g + Nimmappu @ 1g per liter of water twice at 15 days interval.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

Principal Scientist (Agro) & Head